REGD. NO. M. 3152

4-9-53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 36 |
|---|---|---|

## దేశానికి వెల్లువ ముప్పు!

మనదేశము నదులు పొంగి కోటానుకోట్ల నష్టాన్ని కల్గిస్తున్నవి. గోదావరి వరద భీభత్సం మనకు తెలిసిందే. నదులు ఉధృతంగా రావడంతో బీహారు, యు. పి, కాశ్మీరులలో విపరీతమైన నష్టం కలిగింది. ఒక్క బీహారులో 21 కోట్ల నష్టమట. యు. పి. లో అయిదు వేల గ్రామాలు దెబ్బతిన్నాయి. కాశ్మీర్‌లో జీలంనది ప్రవాహం హెచ్చి శ్రీనగర్ వద్ద గండి పడి ఆ ప్రాంతాలను ముంచివేస్తున్నది. దైనందిక సమస్యల పరిష్కారంలో మునిగి తేలుతున్న మన ప్రభుత్వాలను, ప్రకృతిగూడా పరీక్షిస్తున్నట్లున్నది.

# 'రంగాగారు పార్లమెంటును వదలి, ప్రాంత రాజకీయములకు రావడం అవసరం'

## 'ప్రకాశం, రంగా, సంజీవరెడ్డిగారలు కలసిన మంత్రివర్గమేర్పడవలెను'

కాళహస్తి ఎన్నిక ఫలితం తెలిసినతర్వాత, మంత్రివర్గ నిర్మాణం మున్నగు విషయాలను గూర్చి మావిలేకరి ప్రశ్నించగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు యీ క్రింది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు —

"ప్రజాస్వామిక పక్షములన్నియూ ఏకమై ప్రభుత్వమును స్థాపించవలెను. వివిధపక్ష సమ్మేళనమా? లేక మంత్రివర్గమునకు, శాసనసభకు పక్షవాతమా? అన్నదే ప్రశ్న. అధ్యక్షుని పరిపాలన ఆంధ్రుల అనైక్యతకు పరిణామమగును. శాశ్వత కళంకముగూ అగును. కాపరాకమును బలి లేకుంటో నిరాశ వ్యాపించును. తోడనే అధికముగా పెక్కు సమస్యలను ఎదుర్కొనవలసియున్నది. దైనందిన పరిపాలన సాగించుటకు కలసిన దక్షిణ్యము ఆంధ్రప్రభు

## ఆంధ్రనాయకులకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

త్వమునకులేదు. అక్టోబరు 1 తేదినుండి మార్చి ఆఖరువరకు 1½, 2 కోట్లమధ్య లోటు రావచ్చును. దానిని భర్తీ చేయుటకైనను, లేక కేంద్రప్రభుత్వమునుండి విరాళమును సంపాదించియో పూడ్చుకొనవలసియున్నది

కేంద్రమైన ప్రతిష్ఠతో, పలుకుబడితో కూడిన ప్రభుత్వం కావలసియున్నది. దానికొరకే ఆంధ్రులు ఎదురుచూచుచున్నారు. దానికి సంధిశక్యము కావలెను. విసంధి కల్లోలములకు దారితీయును. వ్యక్తి, పార్టీ విభేదములను విస్మరించి, దేశ క్షేమమే మన లక్ష్యమైయుండవలెను. దీనికి 1951 ఏప్రిల్ నాటి పరిస్థితులు తిరిగివచ్చి, కాంగ్రెసు హైకమాండు అధీనమై, కేంద్రప్రభుత్వపు ఆశీస్సులతో వ్యవహరించగలిగిన త్యాగము, ఔదార్యము మన నాయకులు చూపించవలెను

"వ్యక్తిగతముగా నా అభిప్రాయము ప్రకాశం గారు, రంగాగారు, సంజీవరెడ్డిగారు కలసిన మంత్రివర్గము ఏర్పడుట శ్రేయస్కరము, శుభ సూచకము అగును. రంగాగారు కాంగ్రెసుతో ఒక సంబంధమును ఏర్పరచుకొనియున్నారు. ప్రకాశం గారునూ ఒకపుడు కాంగ్రెసులో చేరుటయో, సహకార సభ్యత్వమును ఏర్పరచుకొనుటయో న్యాయముకాని, ఏపెద్ద సూత్రములపై విడిపోలేదు కాన తిరిగివచ్చుటలో అనౌచిత్యం ఏమీలేదనియూ నా భావన.

"శ్రీ రంగాగారు పార్లమెంటునువదలి ప్రాంతీయ రాజకీయములకు వచ్చుటావశ్యకము కూడా కలదు. దేశ ఆవశ్యకతనుబట్టి వారును రాదు సంవత్సరములకైనను ప్రాంతీయ రాజకీయములకువచ్చి ముఖ్యమైన పెత్తనదారులలో ఒకరుగా వ్యవహరించినపుడు ప్రజలు, ముఖ్యముగా రైతులు సంతసించగలరు. కొంతము దూరదృష్టితో, ఔదార్యముతో వీక్షించినయెడల సాధ్యమైనదేయగును. త్యాగధనులైనవారు, వారి వ్యక్తిగత భావములను త్యాగముచేసియైనా యీ సమైక్యతను సాధించుట ధర్మము.

"పెద్దపార్టీయైన కాంగ్రెసు నాయకుడు సంజీవరెడ్డిగారు, శ్రీ ప్రకాశం, శ్రీ రంగాగారల వ్యక్తులయొక్క, పార్టీలయొక్క సహకారమును అపేక్షించి పొందగలరని ఆశించుచున్నాను.

"1946 లో శ్రీ రాజగోపాలాచారి, ప్రకాశం, పట్టాభి సీతారామయ్యగారలు కలసి రాష్ట్ర పరిపాలన సాగించవలెనని ప్రతిపాదన ఢిల్లీలో వచ్చినది. కొన్ని అభ్యంతరములవల్ల అది విఫలమయ్యెను. అది అన్నివిధముల అందరికి, దేశానికి నష్టదాయకమయ్యెను. ఈసారి సఫలమై, దేశ సమస్యలను ఎదుర్కొని ప్రజల ఆశయములను నిర్వహింపచేయగలరని నమ్ముచున్నాను."

### గోదావరి వరదబాధితుల నిధి

కొన్ని ఎవరెవరంతట వారు వసూలు చేస్తున్నారు. అట్లుగాక సంఘాలదేర్పడి జవాబుదారీగల వ్యక్తుల బాధ్యతతో వసూలు చేయడం బాగుంటుంది.

జిల్లాలో ఎవరెవరు ఎంతెంత వసూలుచేసి పంపింది తెలిపితే పత్రికలో ప్రకటించగలము.

* * *

పై వరదబాధితులనిధికి పార్లపల్లి వాస్తవ్యులు శ్రీ కొసనా సుందరరామి రెడ్డిగారు మావద్దకు రు. 50 పంపిరి.

ఇట్లు పంపినవారందరిపేర్లు ప్రకటిస్తూ యీ సొమ్మును జవాబుదారీగల వ్యక్తులకు పంపి [illegible].

— సంపాదకుడు జ॥ శ్రీ॥

అజంతా స్టేజ్ అండ్ స్క్రీన్స్ ప్రదర్శించు

**పక్కాబాయి**

✲ సినిమారంగంనుంచి వచ్చిన నటీ-నటుల [illegible] ఈ నాటకాన్ని దర్శించండి.

✲ నాటకనటులకి — సినిమా నటులకి నటనలో ఉన్న పోలికను పట్టిచూపుతుంది.

కె. శివరావు - పూర్ణిమ, రామకృష్ణశాస్త్రి, అమ్మారి వరప్రసాదరావు, మొదలైనవారు

★

**రంగూన్ రౌడి**

శివరావు
సదాశివరావు
పూర్ణిమ
కనకం
మొదలైన ప్రముఖుల నటన చూడండి.

వివరములకు :
అజంతాస్టేజ్ అండ్ స్క్రీన్స్
64 బజుల్లారోడ్
త్యాగరాయనగర్ - మెడ్రాస్ 17.

త్వరలో:
సికింద్రాబాద్, ఖమ్మంమెట్టు, వరంగల్ మొ॥



యూపద్భారత సౌభాగ్యానికి దోహదమిచ్చే

# ★ దామోదర్‌లోయ ప్రాజెక్టులు ★

## పదిలక్షల ఎకరాలసాగు; 3 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి !

ఉత్తర హిందుస్థానంలో దామోదర నదీలోయ బహుముఖ పథకాలు పరిపాలనముల కలిగియున్నట్టిది. అంతకే భారతప్రభుత్వం అవసరమైన పరిశోధనలు గావించి ఆ నదిపై ప్రాజెక్టుల నిర్మాణానికుద్యమించింది. దామోదర వాలీ కార్పొరేషన్ అనే సంస్థను ఏర్పాటు చేసి 89 కోట్ల రూపాయల ధనాన్ని అందుకై వెచ్చించ నిర్ణయించింది.

దామోదరలోయలోని రైతులు దామోదర నదీ జలాలను ప్రయోజనకరముగా పొందుటకై కలలుకంటూ వచ్చారు. దామోదర లోయలో ఇప్పటికి గావించిన నిర్మాణంగాని, సాధించిన ఫలితాలుగాని, రైతు నీటి వసతుల అవసరాలను తీర్చ తమకు త్వరలో ఆ ప్రాజెక్టులు అభ్యుదయాన్ని సాధిస్తాయని అప్పటి రైతులు గాఢంగా విశ్వసిస్తున్నారు. రైతుల యీ మధుర స్వప్నాలను వాస్తవపరచుటకై దామోదర లోయ కార్పొరేషన్ ఇంజనీర్లు నిర్విరామంగా కృషి సల్పుతున్నారు.

### మైతాన్ ఆనకట్ట

దుర్గాపూర్‌కు నదీప్రవాహానికి ఎగువ 65 మైళ్ల దూరంలో మైతాన్ అనేచోట ప్రాజెక్టు స్థలనిర్ణయం జరిగింది. దామోదర నదిలో బారకార్ నదీ సంగమానికి ఎనిమిది మైళ్ళు ఎగువ బారకార్‌నది గట్టుల కిరువైపులా రెండు పర్వతాలమధ్య 162 అడుగులఎత్తు మట్టి-కాన్‌క్రీటులతో మైతాన్ ఆనకట్ట నిర్మించబడింది. ఆనకట్ట కొంతట్టున డైవర్షన్ చానల్ (ఏటికాలువ) త్రవ్వబడింది. ఈ కాలువ వైపుగా ఏటి కుడిగట్టువైనున్న పర్వతాన్ని కలిపితే 622 అడుగుల పొడవున కాంక్రీటుతో ఆనకట్ట నిర్మించబడుచున్నది. దీనిమధ్య ఏటి ఎడమ గట్టు పర్వతంమధ్య 2005 అడుగుల పొడవున మట్టితో ఆనకట్ట నిర్మించబడుచున్నది. ఈ ఆనకట్ట ఏటి ఎడమగట్టు కలిసేచోట, బారకార్ నది వానాకాలపు అదనపు ప్రవాహాన్ని తీసి వేయుటకు కలుజుగా పర్వతాన్ని డైనమైట్లతో తొలిచి టన్నెల్ త్రవ్వబడింది. 11,940 అడుగుల పొడవున ఏటిగట్టుల కిరువైపులా నిర్మించిన కట్టలమధ్య రిజర్వాయరుగా ఏర్పడి నీరు నిల్వ చేయబడుతుంది. ఈ రిజర్వాయరు 26,500 ఎకరాల ప్రదేశాన్ని నీటితో ముంచివేస్తుంది. ఈరిజర్వాయరుక్రింద 2,70,000 ఎకరాలు సాగు కౌతాయి. ఇచ్చట నిర్మించిన విద్యుచ్ఛక్తి ప్లాంట్ 40000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారుచేయగల శక్తి కలిగివుంది. ఇప్పటికే 40 అడుగుల ఎత్తున మట్టి ఆనకట్ట నిర్మించబడినది. కాంక్రీటుభాగము ఆనకట్ట నిర్మాణము త్వరలో పూర్తికాగలదు. 1954 సంవత్సరాంతంకల్లా ఆనకట్ట నిర్మాణం యావత్తు పూర్తిచేయబడుతుంది. ఈ ఆనకట్ట నిర్మాణాన్ని అమెరికాలో టెన్నెస్సీవాలీ ప్రాజెక్టులలో నిర్మించిన ఫాంటన్ డాంతో పోల్చవచ్చును.




### పంచేత్ పర్వత ఆనకట్ట

మైతానుకు దక్షిణాన 17 మైళ్లలో దామోదరనదికి అడ్డంగా పంచేత్ పర్వత ఆనకట్ట నిర్మాణం కొన్నిమాసాల క్రిందటనే ప్రారంభించబడింది. ఈఆనకట్ట స్థలనిర్ణయంలో దామోదరనదీ కుడికోణపుకంఠమును అవకాశంగా తీసుకున్నారు ఇంజనీర్లు. ఈకంపు అనుకూలమైన స్థలాన్ని ఒసంగినది అందువల్ల ఆనకట్టను నిర్మించుటకు డ్రైవెడ్‌కొరకై నదీ ప్రవాహమును మళ్లించుటకు ప్రత్యేకనిర్మాణమంటూ చేయాల్సిన అవసరంలేదు. ఆకంఠమును కొంచెంపైగా డైవర్షన్ కెనాల్ నిర్మాణాన్ని త్రవ్వుతున్నారు. ఇదే ఆకంపు కొనకు కొంచెము ఆవల నదిని కలిపివేస్తుంది. ప్రస్తుతానికే 30 అడుగుల ఎత్తున మట్టి ఆనకట్ట మూడవవంతు నిర్మాణం దాదాపు సాగిపోయినది. మైతాన్ ఆనకట్టవలె ఈఆనకట్టకూడా 133 అడుగుల ఎత్తున కాంక్రీట్ - మట్టితోకలిపి నిర్మించబడనున్నది. మట్టితో నిర్మించబడే ఆనకట్ట పొడవు 1800 అడుగులు, కాంక్రీటుతో నిర్మించబడేది 775 అ పొడవుగలది. కాంక్రీటు ఆనకట్టఅడుగుభాగము 350 వెడల్పున్నా, మట్టి ఆనకట్ట అడుగుభాగం 800 అడుగుల వెడల్పున్నా వుండి, పైభాగం 35 అడుగుల వెడల్పు కలిగి వుంటుంది. ఇరువైపులా ఈగట్టుల పూర్తి పొడవు 21,315 అడుగులుంటవి. 22 800 అడుగుల ప్రదేశంలో రిజర్వాయరు ఏర్పడుతుంది. శాశ్వతంగా ఎల్లవేళలా 6,83,850 ఎకరాలు సాగుచేయవచ్చు. ఇచ్చట ఏర్పరచే పవర్ ప్లాంటు 40000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగలదు

### బొకారో పవర్ స్టేషను

పంచేత్ పర్వతాన్నుండి బయలుదేరి దామోదరలోయకు ఎగువభాగంగా సుందరనందనవనముతామైన పర్వతప్రాంతాలనురాటి 110 మైళ్లు వెళ్లితే అచ్చట బొకారో అనుచోట కూర్పుకట్టున ప్రఖ్యాతమైన థర్మల్ పవర్ స్టేషను కట్టబడియున్నది. ఆమార్గం ప్రఖ్యాతి వహించిన పరస్‌నాథ్ దేవాలయంవున్న పర్వతాన్ని తాకుతుంది. అచ్చటనుండి బొగ్గు గనులుకూడా దగ్గరలో వుంది. దామోదరవ్యాలీ కార్పొరేషన్ బొకారో అనుచోట పవర్ స్టేషన్ నిర్మించుటకు కారణం దాని చుట్టూ ఎటుజూచినా తక్కువరకపు బొగ్గు లభిస్తున్నందువల్లనే. అది విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి తప్ప వేరేకి పనికిరాదు. ఈస్టేషన్ కొత్తరకం బాయిలర్ సిస్టమ్ క్రింద పనిచేస్తున్నది. బొకారో, కోనార్ సంగమంవద్ద ఈ పవర్ స్టేషన్ నిర్మించబడివుంది. దీనిరాలూకు 50,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సరఫరాచేయగల ఒక యూనిట్‌ను భారతప్రధాని గత ఫిబ్రవరి 21 తేదీ ప్రారంభోత్సవంచేశారు. త్వరలో 50 వేల కిలోవాట్ల శక్తిగల మరిరెండు యూనిట్లను నిర్మిస్తారు. తర్వాత నాల్గవయూనిటు

## 38 కోట్ల రూపాయల జాతీయ ఆదాయం అభివృద్ధి

కూడా నిర్మించబడుతుంది. అప్పుడు 2,00,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కౌతుంది. డి. వి. సి. గనులనుండి యీ స్టేషను అవసరాలకై బొగ్గు కొనిరాబడుతుంది. యూనిటు అర్థణావంతున విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నది. బొకారోనదినుంచి యీ స్టేషనుకు కాలువద్వారా నీరు కొనిరాబడుటకు ఒక బ్యారేజి నిర్మించబడినది.

### కోనార్ ప్రాజెక్టు

బొకారోకు వుత్తరంగా 17 మైళ్లలో వచ్చుని పర్వతాలు, కనుమలకాలు, కోనార్ నది దామోదర నదిని సంగమించే చోటుకు ఎగువన 15 మైళ్లలో కోనార్ ఆనకట్ట నిర్మించబడుచున్నది. బొకారో థర్మల్ స్టేషనుకు చల్లని నీరును సప్లయిచేసేందుకు కాంక్రీటుతో అది నిర్మించబడుచున్నది. ఈ సంవత్సరాంతానికి నిర్మాణం పూర్తికౌతుంది. 160 అడుగుల ఎత్తు, 910 అడుగుల పొడవు ఆనకట్ట, ఏటి

(మిగతా 9 వ పేజీలో)


పాత్రుడుగారి బాలసంజీవిని (Regd,.

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నెం 85254 ను.

బ్రాంచి:- 7, పారంగపాణి పిళ్లె తూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందుల షాపులలోను దొరుకును

కాకర్ల కామాక్షయ్య పక్షవాతనివారణిడిపో!

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, మదరివాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు.

వ్యాధివివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచంలో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతచికిత్సాస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.



శాస్త్రీయమైన భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

జమీన్‌రైతు

4—9—1953 :: శుక్రవారం
శ్రీ విజయ, శ్రావణ బహుళ ఏకాదశి

## కాంగ్రెస్ విజయం

కాళహస్తి పునఎన్నికలో కాంగ్రెసుకు విజయం లభించినది. ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ఎన్నుకోబడ్డారు. మేము యిదివరకు ఎన్నిక సందర్భంలో చెప్పినట్లు, కాళహస్తిలో సంజీవరెడ్డిగారు ఓడిపోయివుంటే, ఆ ఓటమి వ్యక్తిదిగాక, కాంగ్రెస్‌దైయుండేది. ప్రజాస్వామ్య పార్టీలలో పెద్దదైన కాంగ్రెస దెబ్బతినడం, ఆంధ్రలో ఏ ప్రజాస్వామ్య పార్టీకిగూడా శ్రేయస్కరంగాదు.

కాళహస్తిలో లోకపార్టీ పొరపాటు పడిందనే మా అభిప్రాయం. కాని ఎన్నిక జరిగిపోయిందికాబట్టి చర్చ అనవసరం. ఒక్క విషయం మాత్రం గుర్తించవలసియుంది. కాళహస్తి ఎన్నికను అవకాశంగా తీసుకొని, కమ్యూనిస్టులు ఆ నియోజకవర్గములో ప్రచారం చేశారు. సుబ్బరామానాయుడికి పనిచేసిన దానికంటే, తమ పార్టీ ప్రచారాన్ని ఎక్కువగా చేసుకున్నారు. కమ్యూనిస్టుల జండాను బలవంతంగా తీసివేయించి రంగాగారు ఒక సభలో వుపన్యసించవలసివచ్చిందంటే ఆ ఎన్నికలో వారి ప్రాబల్యం అర్థమవుతుంది. వారికి యింతటి అవకాశాన్ని కల్గించడం మనని పొరపాటుగదా!

కాళహస్తిలో కాంగ్రెసుకు విజయంలభిస్తే, రామచంద్రపురంలో కమ్యూనిస్టు గెలిచాడు. అందే ప్రజాస్వామ్యపార్టీలు ఒక స్థానాన్ని కోల్పోయాయి. కమ్యూనిస్టులు ఒక సీటును అధికంచేసుకొన్నారన్నమాట! రామచంద్రపురంలో ప్రజాసోషలిస్టు అభ్యర్థి ఓడిపోవుటకు కొందరు కాంగ్రెసువాదుల హస్తం వున్నట్లు కారణంగా కనబడుతుంది. ప్రజాసోషలిస్టు అభ్యర్థికి స్వతంత్రుడుగా కాంగ్రెసువాది పోటీలేక, ఈ కమ్యూనిస్టుకు గెలిచే అవకాశాలు యింతగా వుండేవిగావు. ఇంత అనుభవం తర్వాతగూడా ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న పార్టీలవారు సమైక్యంగా వ్యవహరించలేకపోవడం విచారకరం!

ఇకముందైనా, గత అనుభవాలను విస్మరించక, ప్రజాస్వామ్య పార్టీలు సమైక్యంగా వ్యవహరించాలని కోరుతున్నాము. కాళహస్తిలో విజయంపొందిన ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు విశాలభావంతో వ్యవహరించి, ప్రజాస్వామ్య పార్టీలను కూడగట్టుకొని, సుస్థిర ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణానికి దోహదమీయాలని కోరుతున్నాము.

—

## వరుడు కావలెను

17 సం॥ వయస్సుకలిగిన ఒక హిందూబాలిక ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్న, ఉద్యోగంగాని, యితర జీవనాధారంగాని కలిగిన గుణవంతుడైన వరుడు కావలెను. వరుడుకు 7, 8 వేల రూపాయల ఆస్థి సంక్రమింపజేయబడును.

వివరములకు:- యస్. వి. ఆర్.
జమీన్‌రైతు – నెల్లూరు

# పర్యాలోకనం

## రాజాజీ ఔదార్యం

గోదావరి వరదబాధితులను కాపాడడంలో, వారికి సహాయపడడంలో, పూర్తిగా దెబ్బతిన్న పరిగట్లు, పంటకాలవలను పునరుద్ధరించడంలో ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి చూపుతున్న ఆతురత, శ్రద్ధ, ఔదార్యము, విశాలభావము ఎంతో ప్రశంసించదగివుంది. తంజావూరు కుంభకోణాలకు గురైనప్పుడు సహాయాన్నందించుటలో ఎంతటి శ్రద్ధను కనపరచాడో, దానికి రెండురెట్లు ఆసక్తిని రాజాజీ గోదావరి విషయంలో కనపరుస్తున్నాడు. ప్రభుత్వంద్వారా సహాయపడడమే గాదు, తన తమిళ ప్రజానీకాన్ని అడిగి ఆంధ్రులను ఆదుకొని తన సహృదయాన్ని ప్రదర్శించి, శాశ్వతంగా ఆంధ్రుల స్నేహాన్ని, సద్భావాన్ని నిల్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. ఇదివరలో ఎంతటి వ్యతిరేకత వున్నా రాజాజీ గోదావరి వరదబాధితులపట్ల ప్రదర్శిస్తున్న కారుణ్యభావాన్ని ఆంధ్రులు మరచిపోలేరు. రాష్ట్రం విడిపడుతున్న యీ సమయంలో ఆంధ్రులు, తమిళులమధ్య విడరాని సుహృద్భావాన్ని కల్గించిన ముఖ్యమంత్రి రాజాజీ ప్రత్యేకంగా అభినందనీయుడు.



నేటికర్తవ్యం

సుముఖం, సముఖంచైవ
రంగా, పంతులు, రెడ్డినః
త్రిమూర్త్యాత్మకం ధ్యాయే
ఆంధ్రదేవీ! నమోస్తుతే.

*

## సోషలిస్టుల భూమియుద్ధం

బొంబాయి ప్రభుత్వానికి, ప్రజాసోషలిస్టు పార్టీకి మధ్య ఘర్షణవచ్చింది. ప్రజాసోషలిస్టులు శాంతియుతంగా వరదలోని జమీందారు భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నించగా, అశోక్‌మెహతాతోసహా వెయ్యిమంది అరెస్టుగావించబడ్డారు. అందులో మెహతాతప్ప గారా కొద్దిమందినిమాత్రం నిర్బంధములో వుంచి తక్కినవారిని వదలివేశారు.

భూసమస్య మనదేశంలో అతిప్రధానమైనది. కమ్యూనిస్టులు పట్టుబడి ఆ సమస్య పరిష్కారంమీద ఆధారపడి వుంటుంది. అందువల్లనే భూదానవ్యవస్థను ప్రారంభించి వినోబాజీ సమసైకతకు కల్గిస్తున్నారు. సోషలిస్టునాయకుడు జయప్రకాష్ నారాయణ్ ఆ కార్యక్రమంలోనే నిమగ్నుడయ్యాడు. అది పరిపాలితాలనుగూడా యిస్తున్నది. యిలాంటి సందర్భములో అశోక్‌మెహతా ప్రభృతులు నిర్బంధంగా ఒకరిభూమిలో ప్రవేశించి, అనవసర ఆందోళనను రేకెత్తించడం విచారకరం. అంతమాత్రాన మేము జమీందారుల ఎలాంటి భూస్వాములను బలపరుస్తున్నామని గాదు. జమీన్‌దారీలరద్దును యెట్లా శాంతియుతంగా సాధించగలిగామో, భూస్వాముల సమస్యను ఆ విధంగానే పరిష్కరించుకోడం వుత్తమంగా వుంటుందని మా అభిప్రాయం. దానికి ప్రభుత్వంపై తీవ్రమైనఒత్తిడి తీసుకరావలసివుంటుంది. దీనికి ప్రజాసోషలిస్టులు పూనుకుంటే, అందరి సహకారము, సానుభూతి లభించగలదు. అంతేగాని, ఒకసారి పరాయివారి భూములను ఆక్రమించుకొనుటను ప్రోత్సహిస్తే, అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. అలాంటిస్థితి కమ్యూనిస్టుల కనుకూలమౌతుంది. కావున సోషలిస్టులు యీ ఉద్యమాన్ని విరమించి, ప్రభుత్వంద్వారా యీ సమస్యను పరిష్కరింపజేయుటకు పూనుకోవాలని కోరుచున్నాము.

—

## జిల్లాలో కలరా

29—8—53 తేదీతో అంతమయిన వారంలో జిల్లాలో పట్టణప్రాంతాల కలరా వివరాలు క్రిందయిస్తున్నాము.

సూళ్ళూరు పేటలో 53 మందికి తగులగా 7 మంది మరణించారు.

గూడూరు తాలూకాలో 5 గ్రామాల్లో 34 మందికి సోకగా 8 మంది మరణించారు.

ఆత్మకూరు తాలూకాలో 2 గ్రామాల్లో 8 మందికి తగిలింది. ముగ్గురు మరణించినారు.

కందుకూరు తాలూకాలో ఒక గ్రామంలో 8 గ్గురికి తగులగా ఒకరు మరణించారు.

కావలి తాలూకాలో 2 గ్రామాలలో 9 మందికి సోకగా 6 మంది మరణించారు.

కోవూరు తాలూకాలో 2 గ్రామాలలో, ఇద్దరికి తగులగా ఒకరు మరణించారు.

పొదిలి తాలూకాలో 2 గ్రామాలలో ముగ్గురికి తగులగా ఒకరు మరణించారు.

రాపూరు తాలూకాలో 4 గ్రామాలలో 9 మందికి తగులగా 3 మంది మరణించారు.

సూళ్ళూరుపేట తాలూకాలో ఒక గ్రామములో ఒక్కరికే సోకింది. అతడు మరణించాడు.

ఉదయగిరి తాలూకాలో 4 గ్రామాలలో 15 మందికి సోకితే 5 మంది మరణించారు.

వెంకటగిరి తాలూకాలో 3 గ్రామాలలో 16 మందికి సోకితే 6 మంది మరణించారు.

జిల్లాలో మొట్టమొదట వున్నంతగా కలరా తీవ్రతం లేకపోయినా, సూళ్ళూరుపేట, తాలూకా, నెల్లూరు, ఉదయగిరి, వెంకటగిరి తాలూకాల్లో ఇంకా కలరా తీవ్రంగానే కనిపిస్తున్నది. జిల్లా హెల్తుశాఖ తమ శ్రద్ధను ఏమాత్రంకూడా సడలించరాదు.

### టౌనులో

తే 4-9-53 ది అంతమైన వారములో నెల్లూరు కలరా షెడ్‌లో 50 మంది చేర్చబడిరి. టౌనులో 5 గురికి సోకగా ఒక్కరు మాత్రం చనిపోయారు. ఈరోజు కలరాషెడ్‌లో 42 మందివున్నారు.

—

ఒకటీ - రెండూ కాదు!
★ ★ ★ ★
వెయ్యి సిల్కుచీరెలు దిగినవి
బెంగుళూరు — బెనారస్ — బెంగాల్,
కొళ్ళయిగాల్ — పెద్దాపురం
రకాల్లో
ముందుగావచ్చి మీవి మీరు తీసుకోండి
లక్ష్మీ స్టోర్సు
చిన్నబజారు — నెల్లూరు

# మూడుపార్టీలచే ఎన్నుకోబడేవ్యక్తి నాయకత్వానికే ప్రాధాన్యమివ్వడం బాగుంటుంది

కాళహస్తి ఎన్నికల యుద్ధం పూర్తయింది. అన్ని పక్షాలవారు ఎలక్షన్ సమయంలో, ఒళ్లు తెలియని ఆవేశంతో, వ్యక్తిద్వేషాలతో, నానా వాక్యాలతో యుద్ధంసాగించారు. అవన్నీ కూడా ఆ సమయంలోకేగాని, తర్వాత ఎవరూ కూడా వీటిని పాటించకూడదు, స్మరించకూడదు, ఈర్ష్యలు పెంచుకోకూడదు, మతద్వేషాలను రెచ్చగొట్టుకోకూడదు. అందరూ అన్నిటిని మరచిపోయి ఆంధ్రరాష్ట్రము, ఆంధ్రుల అభ్యుదయము, సుస్థిర ప్రభుత్వము యీ ధ్యానంతోనే యికముందు సాగవలసియున్నది. దీనికిగాను సంజీవరెడ్డి, రంగాజీ, ప్రకాశం పంతులు - యీ మూడుపార్టీలు దీర్ఘదృష్టితో ఆలోచించవలసి యున్నది. ఎవరు వద్దన్నా యీ మూడు పక్షాలు కలవకుండా, యీ మూడుపార్టీల నాయకులు ఒకటిగా చేరకుండా ఏ ప్రభుత్వము ఏర్పడరాదు, ఏర్పడకూడదు.

ఆంధ్రరాష్ట్ర అవతరణ ఆంధ్రులకు ఎంత సంతోషదాయకమో, ఎన్నో క్లిష్ట సమస్యల పరిష్కరించవలసియుండుటచే అంత విచారదాయకంగాకూడా భావించవలసివుంటుంది. అయితే ఏదైనా యీ చిక్కులనెదుర్కొనకుండా ప్రత్యేక రాష్ట్రం సంపాదించజాలము. ఆర్థిక సమస్యలు, పార్టీనేతల విభేదాలు, రాయలసీమ క్షామ సమస్య వీటన్నిటిని సమష్టిగా ఆంధ్రదేశంలోని పెద్దలందరూ చేరినపుడేగాని వీటిని సంతృప్తికరంగా తీర్చుకోజాలము. ఎవరియందు ప్రజలకు సానుభూతికద్దో, ఎవరి మాటయందు ప్రజలకు విశ్వాసమున్నదో, ఎవరు యీ క్లిష్ట సమస్యలను తీర్చగల అర్హులో ఆ పక్షాలన్నీ కూడా, ఎన్ని చిక్కులున్నా, ఎన్ని విభేదాలున్నా, అవన్నీ మరచిపోయి ఏకంగావలెను.

వెనక సంజీవరెడ్డి, ప్రకాశం, రంగాగారల మధ్య రాజకీయ మనస్పర్థలు ఏర్పడినమాట నిజం. అవి సమష్టి ప్రజాక్షేమదృష్ట్యా ఏర్పడినవేగాని, వ్యక్తిద్వేషాలు కావని మనం నమ్మవచ్చును, అందరూ ఏకంగావడంలో ఎక్కువ కష్టతరమైన విషయాలేమీలేవు.

ఇక మంత్రిత్వాల విషయంలో రాజకీయ వాతావరణాన్నిబట్టి యూహ్యానేన్నో జరగవలసి వుంటుంది. వాటికి స్థిరాభిప్రాయాలుండవు. మొన్నటి, నిన్నటి, యీనాటి పరిస్థితుల్లో నాయకత్వాల విషయంలో ప్రజాభిప్రాయాలుగాని, సమన్వయ దృక్పథంగాని మారడం తప్పగాదు. ఇప్పుడుండే కమ్యూనిస్టేతర పక్షాలలో కాంగ్రెస్ 46, లోక్‌పార్టీ 14, ప్రజా సోషలిస్టుపార్టీ 15, ప్రజాపార్టీ 6, నిజమైన స్వతంత్రులు సుమారు 8 మందివున్నారు. ఇందులో హెచ్చు బలం కాంగ్రెసుకేకాబట్టి, కాంగ్రెసుపక్షం ప్రధానంగానే వ్యవహరించవలసివుంటుంది. అయితే కాంగ్రెస్, సహకార పక్షమైన లోక్‌పార్టీ యివిరెండూ ఏకపక్షంగానే వుంటున్నవి. కాని ప్రజాసోషలిస్టు పక్షంచేసినా 'కాంగ్రెసు కోయలిషన్ పార్టీ' ఏర్పడి అందరు సభ్యులుచేరి నాయకుణ్ణి ఎన్నుకొని, అతను ప్రధాన మంత్రిగా, ఆయా పక్ష బలాలనుబట్టి మిశ్రమ మంత్రివర్గంగా ఏర్పడవలసివుంటుంది. అప్పుడుగాని ప్రజల సానుభూతి, కేంద్ర ప్రభుత్వపు సహకారము లభించగలదు. కమ్యూనిస్టేతర సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలంటే మరొక మార్గాంతరంలేదు. కాని యీ మిశ్రమ మంత్రివర్గానికి యీ మధ్యను కలయిక ఏర్పడి, త్రిపక్ష సిఫారసుతో కాంగ్రెస్ హైకమాండుకూడా ఆంధ్రరాష్ట్ర ప్రత్యేక పరిస్థితుల్లో ఒప్పుకోవలసి వుంటుంది. ఒప్పుకోకతప్పదు.

సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అనిగాని, ప్రకాశంగారు ప్రధానమంత్రి అనిగాని ముందు ప్రచారాలకంటె మూడు పక్షాలచే ఎన్నికోబడే వ్యక్తి నాయకత్వానికి ప్రాధాన్యమివ్వడం బాగుంటుంది. కాంగ్రెస్, తక్కిన ప్రజాస్వామ్య పక్షాల సహకారంలేకుండా ఎక్కువ బలమున్నదని, మంత్రివర్గాన్నేర్పరచే ఆలోచన చాల సాహసంగావుంది, అతి బలహీనత గలిగి కొద్దికాలంగూడా జరగని పరిస్థితులు ఏర్పడతవి. దానివల్ల ప్రభుత్వానికిగాని, ప్రజలకుగాని ఏమాత్రం వుపకరించక, నిరుపయోగమైపోతుంది. కావున అలాంటి పిచ్చిసలహాలు, ఆలోచనలు ఏమైనావుంటే వాటిని మరచిపోయి, సమష్టి కార్యక్రమానికే పూనుకోవాలని ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, యిప్పటి ఆంధ్రశాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడైన సంజీవరెడ్డిగారిని కోరుచున్నాము.

> ## ఆంధ్ర రాజకీయాలు
> ★
> [మా రాజకీయపరిశీలకుడు]

## ప్రజాస్వామ్యపక్షాల సహకారం లేకుండా మంత్రివర్గమేర్పరచరాదు!

ఈ సందర్భంలో రంగాగారుగూడా యీ శాసనసభలో వుండడంగూడా అవసరంగా వుంటుందేమో! ప్రజలందరి కోరికగూడా అదిగానే వున్నది. ప్రజాభీష్టాన్ని తోసివేయకూడదనిగూడా రంగాగారిని కోరుచున్నాము.

కాళహస్తి ఎలక్షన్ దృష్ట్యా లోక్‌పార్టీలో కూడా అభిప్రాయభేదాలు రాకూడదని మా కోరిక. కాళహస్తి ఎన్నికలో లోక్‌పార్టీ వ్యవహారాన్నిగూర్చి విమర్శించదలిస్తే, సంజీవరెడ్డిగారి గెలిచినయెడలగూడా తమకు గౌరవమనుకోవలసి వుంటుంది. అది అంతటితోపోక, యింకా తగాదాలను పోదంతా కలుగుతుంది.

కావున అవన్నీ మరచిపోయి, ఆంధ్రదేశ సముద్ధరణ ఒక్కటే ధ్యానంతో పెట్టుకొని ముందు వ్యవహరించడం బాగుంటుంది.

లోక్‌పార్టీకి మా వినతి:- కాళహస్తి ఎన్నికల సందర్భాన్నిపట్టి తిమ్మారెడ్డిగారిని పార్టీ నుంచి వెడలగొట్టు మాటేద్దు. ఎన్నో సంవత్సరాలుగా కట్టుకున్న కోట క్షుద్ర కారణంతో పడగొట్టట్లు చేసుకోకండి. పదవీ వ్యామోహం లేని లోక్‌పార్టీ, గతచరిత్రలో రైతాంగానికి ఆచరణరూపకంగా ఎక్కువ వుపకరించిన లోక్‌పార్టీ, నేడు కాంగ్రెస్‌తో పోటీపడి బలం పెరిగే కాలంలో లోక్‌పార్టీ, విపరీతం బలపడవలెనేగాని బలహీనం కాకూడదు.

తిమ్మారెడ్డిగారుకూడా దూరదృష్టిగలిగి, ఆంధ్రప్రజాక్షేమదృష్ట్యా, రైతాంగక్షేమ దృష్ట్యా ఏ కారణంచేతగాని లోక్‌పార్టీని విడిపోరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము. అనాలోచితంగా వ్యవహరిస్తే చివరకు ఏకాకిగా పోతావు సుమా!

అతి ముఖ్యమైనమాట చెప్పకుండా వదలిపెట్టడం సబబుగాదు. ప్రకాశంగారిపక్షం కాంగ్రెస్‌తో సహకరించినప్పుడు ముఖ్యమంత్రిగా ప్రకాశంపంతులును వరించైనా ఆంధ్ర సుస్థిరప్రభుత్వానికి మార్గమేర్పరచడం అవసరమనికూడా మా అభిప్రాయం.

—

## వరద బాధితుల సహాయానికై విజ్ఞప్తి

గోదావరి వరదభీభత్సంలో 6000 చేనేత కుటుంబాలు దిక్కులేనివారైనవి, వారికి సహాయంగా వుదారులైన దేశీయపౌరులు విరాళాలను ఇనుకుర్తి వీరభద్రరావు (జిల్లా దేశీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజమండ్రి). అకే అడ్రసుకు పంపాలని, నెల్లూరుజిల్లా దేశీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుబ్బరామన్నగారు పత్రికకు తెలియజేస్తున్నారు.

* * *

నెల్లూరు టవున్లో అన్ని - జాతుల పక్షాలతో ఏర్పడిన గోదావరి వరదబాధితుల సహాయనిధి కమిటీకి ధనధాన్య వస్త్రరూపంలో విరాళాలు యిచ్చి సహాయపడవలసిందిగా శ్రీ కే. యస్. సుందరరామారావుగారు కోరుచున్నారు.

—

## నెల్లూరు బజారు ధరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1.కి | 386-0-0 |
| కిచ్చిళ్లు | ,, | 310-0-0 |
| రాగులు | ,, | 400-0-0 |
| కొన్నలు | ,, | 500-0-0 |
| బియ్యం మొదటిరకం 70 శేర్లుబస్తా | | 49-0-0 |
| ,, 2-వ రకం | ,, | 48-4-0 |
| [illegible] బియ్యం | ,, | 41-8-0 |
| నూకలు | ,, | 38-0-0 |

### వెండి—బంగారు

| | |
|---|---|
| బంగారం తులం | 58-12-0 |
| సవరన్ బంగారు | రు 54-0-0 |
| వెండి తులం | 1-9-0 |

—




Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.